www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -144 ఆదివారం 4 ఆగష్టు 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

రాహుల్ జీ.. హైదరాబాద్ రండి

మరోసారి అశోక్‌నగర్ వెళ్దాం కెటిఆర్ ఆహ్వానం

ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.

మీ మాటలను ఇక్కడి యువత గట్టిగా నమ్మారు

ఎనిమిది నెలలు గడిచినా ఒక్క ఉద్యోగమూ లేదు

ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఎలా నెరవేరుస్తారో చెప్పాలి

2లో.

పెట్టుబడులకు ,పయనం

విదేశాలకు సీఎం రేవంత్ రెడ్డి

- పద్నాలుగు రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియాలలో పర్యటన
- సీఎంతో పాటు వెళ్లనున్న సీఎస్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి
- ఆగస్ట్ 14 వరకు విదేశాల్లోనే సీఎం రేవంత్ రెడ్డి బృందం

2లో.

మూడు నెలల్లోపే భూముల క్రమబద్ధీకరణ

మంత్రి పొంగులేటి

హైదరాబాద్ ఆగస్టు 3ప్రజావినికిడి:

లక్షలాది కుటుంబాలకు లబ్ధిచేకూర్చే లేఅవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, **మిగతాది 2లో...**

రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు... నియంతృత్వ పాలన

మాజీమంత్రి

వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు

జీరో అవర్ మొత్తం ఎత్తేశారని...

ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని

ఆగ్రహం

కేసీఆర్ ను, బీఆర్ఎస్‌ను తిట్టేందుకే

అసెంబ్లీని ఉపయోగించుకుంటున్నారని

విమర్శ

2లో.

ఎనిమిది మంది ఐఏఎస్ ల బదిలీ..

ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా శ్రీదేవి

వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా రిజ్వీకి అదనపు బాధ్యతలు

అర్అండ్‌బీ సంయుక్త కార్యదర్శిగా హరీశ్‌కు అదనపు బాధ్యతలు

హైదరాబాద్ ఆగస్టు 3ప్రజావినికిడి:

తెలంగాణలో ఎనిమిది మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ టి.కె.శ్రీదేవిని ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. కాగా, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా రిజ్వీకి అదనపు బాధ్యతలను అప్పగించారు. విపత్తుల నిర్వహణ విభాగం సంయుక్త కార్యదర్శి హరీశ్‌కు రవాణా, ఆర్అండ్‌బీ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక.. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా ఉదయ్ కుమార్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. పురపాలనక శాఖ ఉపకార్యదర్శిగా ప్రియాంకను, హాకా ఎండీగా చంద్రశేఖర్ రెడ్డిని, మార్క్‌ఫెడ్ ఎండీగా శ్రీనివాస్ రెడ్డిని, రవాణా, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్‌ను బదిలీ చేశారు.

నెలరోజుల్లోపు 4.5 లక్షల ఇళ్లు!

తొలి విడతలో యుద్ధ ప్రాతిపదికన మంజూరు

రుణమాఫీ సమస్యలు నెలాఖరులోగా కొలిక్కి

ఈ నెల 15 వరకు మాఫీ పూర్తి: పొంగులేటి

భూపాలపల్లి, గణపురం,
ఆగస్టు 3ప్రజావినికిడి:



రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి విడత కేటాయింపుల్లో భాగంగా నెలరోజుల్లోపు 4.5 లక్షల ఇళ్లు మంజూరుచేస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు తొలి విడతలోనే నియోజకవర్గానికి 3,500 ఇళ్లను యుద్ధ ప్రతిపాదికన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. పేదలకు ఇళ్లపై అప్పటి సీఎం కేసీఆర్ మాయమాటలు చెప్పారని.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదల కోసం 1.5 లక్షల ఇళ్లే కట్టించారని.. తాము ఇవాళ తొలి విడతలోనే 4.5 లక్షల ఇళ్లను కట్టనున్నామని చెప్పారు. వైఎస్సార్ హయాంలో గ్రామ గ్రామన పేదల కోసం కావాల్సినన్ని ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిందని, ఇప్పుడూ అలాగే గ్రామాల్లో తప్పకుండా పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. శనివారం భూపాలపల్లి జిల్లాలో గణపురం మండలం గాంధీనగర్‌లో ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన, భూపాలపల్లి డ్రగ్స్ ఫార్మసీ భవన ప్రారంభోత్సవం, వివిధ శాఖల సమీక్ష కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబుతో కలిసి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడారు.

ఆగిన నృత్యం

2లో.

ప్రముఖ భరత నాట్యం,

కూచిపూడి కళాకారిణి

యామిని కృష్ణమూర్తి కన్నుమూత

ప్రపంచవ్యాప్తంగా కీర్తిగడించిన

నృత్యకారిణి

టిటిడి ఆస్థాన నర్తకిగా సేవలు..

ప్రముఖుల సంతాపం

రాహుల్ జీ.. హైదరాబాద్ రండి

హైదరాబాద్ ఆగస్టు 3(ప్రజావినికిడి:
'రాహుల్ గాంధీ గారూ.. మీరు హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌కు మరోసారి వచ్చి.. యువతను కలిసి మీరు ఇచ్చిన హామీలను ఎలా నిలబెట్టుకుంటారో వారికి వివరించగలరా?' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ చేశారు. ఈ మేరకు శనివారం ట్విట్టర్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. నవంబర్ 27, 2023న రాహుల్ గాంధీ చేసిన ట్వీట్‌ను కూడా కేటీఆర్ రీట్వీట్ చేశారు.ఏడాదిలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామనే మీ హామీలను తెలంగాణ యువత నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని ఆ ట్వీట్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పుడు ఎనిమిది నెలల తర్వాత కూడా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. పైగా నిన్న ఉద్యోగాలే లేని క్యాలెండర్‌ను విడుదల చేశారని, దీంతో యువత ఆందోళన చెందుతోందని పేర్కొన్నారు. అందుకే మీరు మరోసారి అశోక్ నగర్‌కు వచ్చి.. మీరు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారో చెప్పాలన్నారు. కాగా, దీనికి రాహుల్ గాంధీ ఎన్నికలకు ముందు చేసిన ట్వీట్‌ను కూడా జత చేశారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, యూపీఎస్సీలా టీపీఎస్సీని ప్రక్షాళన చేస్తామని, యువవికాసం కింద 5 లక్షల సహకారం అందిస్తామని రాహుల్ గాంధీ ఆనాడు చేసిన ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు.

రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు...
నియంతృత్వ పాలన

వేముల ప్రశాంత్ రెడ్డి
జీరో అవర్ మొత్తం ఎత్తేశారని... ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని ఆగ్రహం
కేసీఆర్ ను, బీఆర్ఎస్‌ను తిట్టేందుకే అసెంబ్లీని ఉపయోగించుకుంటున్నారని విమర్శ

హైదరాబాద్ ఆగస్టు 3(ప్రజావినికిడి:
రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదని, నియంతృత్వ పాలన అని... ఇంత అధ్వానంగా సభ ఎప్పుడూ జరగలేదని మజ్లిస్ శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ కూడా అన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. శనివారం నాడు ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ... శాసనసభలో తమ పార్టీ గొంతు నొక్కారన్నారు. జీరో అవర్ మొత్తం ఎత్తేశారని... ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని విమర్శించారు.సభలో చర్చలకు అవకాశం ఇవ్వడం లేదని, ప్రజాసమస్యలపై మాట్లాడుదామంటే మైక్ కట్ చేస్తున్నారని ఆరోపించారు. దీనిని ప్రశ్నిస్తే మార్షల్స్‌తో బయటకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ను, బీఆర్ఎస్‌ను తిట్టేందుకే అసెంబ్లీని వినియోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు నెలల్లోనే రేవంత్ రెడ్డి వికృతరూపం బయటపడిందన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షమని చెబుతున్న మజ్లిస్ పార్టీ కూడా అధికార పార్టీ తీరును తప్పుబట్టిందన్నారు. రేవంత్ రెడ్డి సభానాయకుడిగా కాకుండా అటవిక రాజులా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం ఇష్టారాజ్యంగా సభను తప్పుదోవ పట్టించారన్నారు. కేసీఆర్‌ను తిట్టడం... గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే సభ నడిచిందన్నారు. అసెంబ్లీని కౌరవ సభలా నడిపించారని విమర్శించారు. రేవంత్ రెడ్డి కళ్లున్న కబోధి అన్నారు. హామీలను అమలు చేయడమే లక్ష్యంగా తాము మాట్లాడామన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలు, 420 హామీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని తెలిపారు. అధికారంలోకి వచ్చి 8 నెలలైనా ఆరు గ్యారెంటీలు అమలు కాలేదన్నారు.అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను అవమానించడం దారుణమన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం అబద్దాలు చెప్పారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం చెప్పారని... కానీ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉద్యోగాలు ఎలా భర్తీ చేశారు? అని ప్రశ్నించారు. అబద్దాల్లో రేవంత్ రెడ్డిని గిన్నిస్ రికార్డ్‌లోకి ఎక్కించాలని ఎద్దేవా చేశారు.

ఆగిన నృత్యం

ప్రముఖ భరత నాట్యం, కూచిపూడి కళాకారిణి యామిని కృష్ణమూర్తి కన్నుమూత
ప్రపంచవ్యాప్తంగా కీర్తిగడించిన నృత్యకారిణి
టిటిడి ఆస్థాన నర్తకిగా సేవలు.. ప్రముఖుల సంతాపం

న్యూఢిల్లీ:ఆగస్టు 3(ప్రజావినికిడి:
ప్రముఖ భరత నాట్య కళాకారిణి యామిని కృష్ణమూర్తి శనివారం మృతి చెందారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధ పడుతున్న ఆమె శనివారం సాయంత్రం ఢిల్లీలో కన్నుమూశారు. భరత నాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలలో నిష్ణాతురాలైన ఆమె 1968లో పద్మశ్రీ, 1977లో సంగీత నాటక అకాడమీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ అవార్డులు అందుకుని జాతీయ స్థాయిలోనే కాక, ప్రపంచ దేశాల్లోనూ కీర్తి గడించారు.ఆంధ్ర ప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా మదనపల్లెలో 1940 డిసెంబర్ 20న నిండుపున్నమినాడు జన్మించారు. తమిళనాడులోని చిదంబరంలో పెరిగారు. చిదంబరం నటరాజ దేవాలయానికి దగ్గరలోనే వీరి ఇల్లు ఉండేది. ఆ దేవాలయ కుడ్యాలపై ఉన్న శిల్పాల భంగిమలు ఆమెపై చెరగని ముద్రవేశాయి. రోజూ ఆ శిల్పాలను చూసి వచ్చి ఇంటివద్దనే భంగిమలు ప్రదర్శించేవారు. యామిని అసలు పేరు పూర్ణతిలక. తండ్రి యామిని కృష్ణమూర్తి. తండ్రి ప్రోత్సాహం తోనే ఏడవ ఏటనే నాట్యంలో శిక్షణ ప్రారంభించారు.పదేళ్లు వచ్చేసరికి నా ట్యంలో ఆమె నైపుణ్యం సాధించారు. తండ్రి ఆమెను మొదట చెన్నైలోని రుక్మిణీ అరండేళ్ కళాక్షేత్రంలో నాట్యశిక్షణ ఇప్పించారు. ప్రాథమిక నైపుణ్యాల ను నేర్చుకున్న తరువాత ప్రసిద్ధ ఎల్లప్ప పిళ్లై, తంజావూరు కిట్టప్ప పిళ్లై వద్ద నృత్యంలో మరింత శిక్షణ పొందడానికి కాంచీపురం వెళ్లారు. కూచిపూడి నాట్యం కూడా నేర్చుకున్నారు. తరువాత ప్రముఖ ఒడిస్సీ నాట్యాచార్యులు కే లూచరణ్ మహాపాత్ర దగ్గర ఒడిస్సీ నృత్యంలో శిక్షణ పొందారు. 1990లో ఢిల్లీలో యామిని స్కూల్ ఆఫ్ డాన్స్ అనే పేరుతో స్వయంగా డాన్స్ స్టూడియో నెలకొల్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా కొన్నాళ్లు వ్యవ హరించారు. కూచిపూడికి ప్రతీకగా ప్రతిష్ఠను సాధించారు.

మూడు నెలల్లోపే భూముల క్రమబద్ధీకరణ

(మొదటి పేజి తరువాయి)

మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.భూపాలపల్లి జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి ఆ జిల్లా కలెక్టర్ ఆఫీసు నుండి ఎల్.ఆర్.ఎస్. పై శనివారం నాడు జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆగస్టు 31 నుండి అక్టోబర్ 31, 2020 వరకు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ను సీకరించింది ఆమోదించింది. ఈ సమయంలో 25.70 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ దరఖాస్తులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు.

%మొత్తం 25.70 లక్షల దరఖాస్తుల్లో హెచ్ఎండీఏ పరిధిలో 3.58 లక్షలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో పరిధిలో 13.69 లక్షలు మరియు గ్రామ పంచాయతీల్లో 6 లక్షలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటి పరిధిలో 1.35 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుదారులు సమస్య పరిష్కారం కొరకు నాలుగు సంవత్సరముల నుండి ఎదురుచూస్తున్నారు. ఈ దరఖాస్తులను అత్యంత ప్రాదాన్యతాక్రమములో పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు.ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్ పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలి. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్ లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు (హెల్ప్ డెస్కు) వెంటనే ఏర్పాటు చేసుకోవాలి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ ఆథారిటీ, మున్సిపాలిటీలు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు.ఎల్అర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయిల సిబ్బంది , అధికారులకు శిక్షణ తక్షణమే చేపట్టాలని కోరారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమ్కెన కార్యాచరణను చేపట్టాలని, జిల్లా కలెక్టర్ లు ఈ ప్రక్రియ ను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాలల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లేఅవుట్ ల క్రమబద్ధీకరణ విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించబడిన లేఅవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. ఆమోదించబడిన లేఅవుట్ యజమానులకు ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి మరియు విక్రయించడానికి సహాయపడుతుందన్నారు.

పెట్టుబడులకు పయనం

హైదరాబాద్ ఆగస్టు 3(ప్రజావినికిడి:
రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను ఆకర్షించడం కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఉదయం శంషాబాద్ నుంచి ఆయన అమెరికా వెళ్లారు.ఆయన వెంట మంత్రి డి.శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి కూడా ఉన్నారు. న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కోతో పాటు దక్షిణ కొరియా సియోల్ నగరంలోనూ రేవంత్ బృందం పర్యటించనుంది.

%తన పర్యటనలో భాగంగా.. తొలుత ఈనెల 4న న్యూజెర్సీలో జరిగే ప్రవాస తెలంగాణీయులతో జరిగే సమావేశంలో ఈ బృందం పాల్గొంటుంది. 5, 6 తేదీల్లో న్యూయార్క్‌లో వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు.

6న పెప్సికో, హెచ్‌సీఏ కంప్యూటర్స్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వాషింగ్టన్ డీసీకి చేరుకుని అక్కడ ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. 7న డల్లాస్‌లో వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అదే రోజు అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు.

8న శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈఓ, ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధులతో భేటీ అయి చర్చించనున్నారు.

9న గూగుల్, అమెజాన్ తదితర సంస్థల ప్రతినిధులతో సమావేశం అవుతారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో సాయంత్రం జరిగే ప్రవాస తెలంగాణీయుల భేటీలో పాల్గొంటారు.

అటు నుంచే సియోల్‌కు..10న శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి బయల్దేరి 11న దక్షిణ కొరియా రాజధాని సియోల్‌కు చేరుకుంటారు. 12, 13 తేదీల్లో ఎల్‌జీ, శామ్‌సంగ్‌తో పాటు .. ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధులతో భేటీ అయి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. 13న రాత్రి 11.50 గంటలకు సియోల్ నుంచి బయల్దేరి 14న ఉదయం 10.50 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటారు.

బోనాల పండుగ శుభాకాంక్షలు
స్వాగతం - సుస్వాగతం
శ్రీమతి చింతల అరుణ యాదవ్
నాగోల్ డివిజన్ కార్పొరేటర్
చింతల సురేందర్ యాదవ్
ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు
కేశిరెడ్డి పద్మారెడ్డి
బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి
Nayana Digital
Ph: 7330700291

శ్రీశైలం మల్లన్న స్వామిని దర్శించుకున్న మహేశ్వరం నియోజకవర్గం ఉద్యమకారుల కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్

ప్రజావినికిడి,(మీర్ఖాన్ పేట):
మీంఖాన్ పేట గ్రామం కందుకూరు మండలం శ్రీశైలం మల్లన్న స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉద్యమకారుడు కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు త్వరగా ఉద్యమకారులకు పెన్షన్ ఇంటి స్థలం ప్రభుత్వం త్వరగా ఇవ్వాలని ఆ శ్రీశైలం మల్లన్న స్వామిని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలూరి శంకర్,రుప్ల నాయక్, ఢిల్లీ కృష్ణ ముదిరాజ్. దండే కృష్ణ యాదవ్. పుండు మహేందర్. మద్ది రమేష్ స్వామివారిని దర్శించుకున్నారు.

ఐకమత్యంతో ఉన్నపుడే కాలనీ అభివృద్ధి సాధ్యం

: ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్...

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ “లహరి గ్రీన్ పార్క్ అసోషియేషన్” ఆధ్వర్యంలో వృక్షో రక్షతి రక్షితః అనే థీమ్ తో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ,కాలనీ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులతో పాటు కాలనీ వాసులంతా ఐకమత్యంగా పనిచేస్తే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. కాలనీ అభివృద్ధి కోసం కావలసిన నిధులను వెచ్చించి కాలనీలో భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్లు,విధి దీపాల వంటి వాటికి కృషిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ప్రదీప్ రావ్, భౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి,కౌన్సిలర్లు మురళీ యాదవ్,విష్ణువర్ధన్ రెడ్డి,బుచ్చిరెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లహరి గ్రీన్ పార్క్ అధ్యక్షులు శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు సిహెచ్.విష్ణు,జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెసరర్ రవీందర్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేరళ రాష్ట్ర వరద బాధితులను ఆదుకుందాం..

భారత జాతీయ మహిళ సమాఖ్య.. రంగా రెడ్డి జిల్లా సమితి..

N.F.I.W
N.F.I.W
కేరళ రాష్ట్రం వరద బాధితులను ఆదుకుందాం
మీ సహాయ సహకారం అందించండి
భారత జాతీయ మహిళ సమాఖ్య
రంగారెడ్డి జిల్లా సమితి

ప్రజావినికిడి,(ఎల్బీనగర్): భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా లోని సరూర్ నగర్ మండల్ లో శనివారం రోజు సరూర్ నగర్ మండల కార్యదర్శి కమల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం కేరళ రాష్ట్రంలో వరద బాధితులకు సహాయ నిధి కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కే. అరుణ ప్రధాన కార్యదర్శి ఎండి ఫై మీద,విజయ, వరలక్ష్మి,సునీత,షమీం, రేఖ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని మంత్రి ని కోరిన

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):ఆగస్టు 3: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసి వినతిపత్రం అందజేశారు.నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ను పూర్తి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే కలిసి విన తిపత్రం అందజేశారు. హైద్రాబాద్లోని సచివాలయంలో మంత్రి ఛాంబర్ లో తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించడంతో పాటు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.మంత్రి సానుకూలంగా స్పందించారాని ఆయన తెలిపారు.

మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో

నిధులు గోల్ మాల్..

- పనిచేయకుండానే వేతనం పొందిన మహిళ..
- ఆమె ఒక ప్రయివేటు ఆసుపత్రి ఉద్యోగిని..
- చౌదరి గూడ గ్రామపంచాయతీ వర్కర్ బాగోతం..
- అధికారుల అండతో అవినీతి..
- విచారణకు ఎందుకు జంకుతున్న అధికారులు..

తెలంగాణ ప్రభుత్వము
గ్రామ పంచాయతి కార్యాలయము
గ్రా. చౌదరిగూడ, మం. శంషాబాద్, జిల్లా. రంగారెడ్డి 501218
సర్పంచ్
ఎ. రాకేష్

ప్రజావినికిడి,(శంషాబాద్):
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గోల్ మాల్ జరిగింది. పనిచేయకుండానే జాబ్ కార్డుతో వేల రూపాయల కూలి కాజేశారు.గ్రామ పంచాయతీ మల్టిపుల్ వర్కర్ సంబంధిత అధికారుల అండదండల తో తన భార్య పనిచేయకుండానే చేసినట్లు తప్పుడు రికార్డులు చూపి డబ్బులు డ్రా చేసుకున్న తతంగం ఇటీవల వెలుగులోకి వచ్చింది.

ఈ సంఘటన శంషాబాద్ మండల పరిధిలోని చౌదరి గూడ గ్రామంలో జరిగింది. గ్రామపంచాయతీ లో మల్టిపుల్ వర్కర్ గా పని చేసే గుర్రంపల్లి రాకేష్ తన భార్య గుర్రంపల్లి నవీన పేరుమీద మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు పొందారు. ఆమె ఒక ప్రైవేటు హాస్పిటల్ ఉద్యోగం చేస్తున్నట్లు తెలుస్తున్నది. పంచాయతీ లో మల్టీపుల్ వర్కర్ గా పని చేస్తున్న ఆయన మొక్కల సంరక్షణ కోసం వాచర్ గా తన భార్య పనిచేస్తున్నట్లు తప్పుడు రికార్డులు సృష్టించారు.ప్రతినెల ఉపాధి హామీలో పనిచేస్తున్నట్లుగా అకౌంట్లో వేసిన డబ్బులు డ్రా చేసుకున్నారు.ఈ అవినీతి బాగోతం కొన్ని సంవత్సరాలుగా జరుగుతుంది.ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శి తో పాటు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పర్యవేక్షిస్తున్న అధికారుల పాత్ర పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అవినీతి బాగోతం ఇటీవల కొంతమంది వ్యక్తులు సంబంధిత కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేస్తే విషయం బయటపడింది. దీనిపై విచారణ చేయాలనీ ఎంపీడీవోను సంబంధిత వ్యక్తులు సంప్రదిస్తే పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన నివేదికనే ఫైనల్ అని చెప్పినట్లు తెలిసింది. అవినీతి చేసిన వారిపై విచారణ చేపట్టి అక్రమ మార్గం ద్వారా తీసుకున్న డబ్బులు రికవరీ చేయాలన్న విషయం ఎంపిడిఓ పట్టించుకోలేదని తెలుస్తున్నది.ఉపాధి హామీలో అవినీతి జరిగింది లేనిది బహిరంగ విచారణ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని

సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని చౌదరి గూడ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల అవసరాల దృశ్యా మంచినీటి సరఫరాకి అంతరాయం కలిగించకండి

:ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..

THE LEGEND OF TELANGANA
KCR

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన వాటర్ టాంకర్ యజమానులు శనివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యదాపూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెరుగుతున్న కాలనీలకు మంచినీటి ఎద్దడి ఉన్నందున నిన్న కొన్ని కారణాల వలన వివిధ ప్రాంతాలలో వాటర్ సంపులను ప్రభుత్వ అధికారులు సీజ్ చేశారు.ఈ విషయాన్ని ఎమ్మెల్సీ కి తెలియజేయగా వారు వెంటనే స్పందిస్తూ తక్షణమే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సీజ్ చేసిన వాటర్ పంప్ లనుయధావిధిగాకొనసాగించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి నారాయణ,చంద్ర శేఖర్,రమేష్,స్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్కొనారు.

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన యూరోప్లేక్స్ యూనియన్ ట్రాన్మిషన్ వర్కర్స్ యూనియన్ సభ్యులు



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ గాంధీ నగర్ లోఉన్నటువంటియూరోప్లెక్స్కంపెనీకి సంబంధించినటువంటి యూరోప్లేక్స్ ట్రాన్స్మిషన్ వర్కర్స్ యూనియన్ సభ్యులు శనివారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సమావేశంలో సొంటి రెడ్డి పున్నారెడ్డి సభాముఖంగా మాట్లాడుతూ,వారికి ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించే ప్రక్రియలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలియజేస్తూ ఎల్లప్పుడూ, ఐక్యమత్యంగా ఉంటూ తమ సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేయాలని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఏరోప్లేక్స్ ట్రాన్స్మిషన్ వర్కింగ్ యూనియన్ జనరల్ సెక్రెటరీ వి.ఆంజనేయ రెడ్డి,కృష్ణా రెడ్డి,డి.విజయ్ కుమార్,ఆర్ సత్యానారాయణ,నాగరాజు, గురుమూర్తి,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటా

: శంభీపూర్ క్రిష్ణ...

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు,కాలనీ సభ్యులు శనివారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

ఉషోదయ కాలనీలో ఫేస్ టులో పలు సమస్యలపై జోనల్ కమిషనర్ కు వినతి పత్రం..

: కార్పొరేటర్ రావుల శేషగిరి..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి డివిజన్లోని ఉషోదయ కాలనీ ఫేస్ 2 కి సంబంధించి పలు సమస్యలపై జోనల్ కమిషనర్ అపూర్వ చాహన్ ఐఏఎస్ కు వినతి పత్రాలు అందజేయడం జరిగింది.ఈ మేరకు జోనల్ కమిషనర్ కూడా సనుకూలంగా స్పందించి ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలిస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత,జిల్లా ఓబీసీ మోర్చా ప్రచార కార్యదర్శి మురళీకృష్ణ , ఉషోదయ కాలనీ ఫేస్ 2 అధ్యక్షులు పేర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి రవి కాంత్ పాల్గొన్నారు.

ప్రజా రవాణాను పటిష్టం చేయాలని సంతకాల సేకరణ..

ప్రజావినికిడి,(అంబర్ పేట్):

సిపిఎం పార్టీ అంబర్ పేట్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేయాలని అంబర్పేట చే నెంబర్ సిటీ బస్టాండ్ చౌరస్తాలో కరపత్రాలు పంచుతూ సంతకాలు సేకరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్ మాట్లాడుతూ దేశంలో వేగంగా విస్తరిస్తున్న నగరాలలో హైదరాబాద్ నగరం కూడా ఒకటి కానీ ఈ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం వల్ల అనేక సమస్యలు పరిష్కారం కావడంతో పాటు పొల్యూషన్ శబ్ద కాలుష్యాన్ని వాహనాల పొగను అరికట్టవచ్చు. పర్యావరణాన్ని రక్షించ వచ్చు నగరంలో సిటీ బస్సుల కొరత ఉండడంతో నగరవాసులు ప్రవేటు వాహనాలు కొనుగోలు చేసి రోడ్లపైకి రావడంతో రద్దీ పెరిగి అనేక ఇక్కట్లు పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే రోడ్లు జలమయ మవడంతో నరకయాతన అనుభవిస్తున్నారు కావున హైదరాబాద్ నగరంలో ఉన్నటువంటి సిటీ బస్సుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. కోటి 20 లక్షల ఉన్న నగర జనాభాకు 2,800 సిటీ బస్సులు మాత్రమే నడుస్తున్నాయి,అవి కూడా సగాని సగం స్క్రాప్ కు వెళ్లే బస్సులు ఉన్నాయి జనాభా కనుగుణంగా 7000 బస్సులు డిమాండ్ ఉంది, వాటిని వెంటనే పునరుద్ధరించి బస్సుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉంది,మెట్రో రైల్ బోగీలు మూడే ఉన్నాయి వాటిలోకి కిక్కిరిసినట్టుగా ఊపిరాడకుండా ప్యాసింజర్స్ వెళ్తా ఉన్నారు,వాటిని మూడు నుంచి ఆరుకు పెంచాల్సిన అవసరం ఉంది, ఎంఎంటిఎస్ రైల్స్ పూర్తిగా ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ ఉన్నారు.కావున వాటిని పునరుద్ధరించి సమయానికి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సమయానికి నడిపించాల్సిన అవసరం ఉంది, అతి చౌకగా ఉన్నటువంటి రవాణా వ్యవస్థ ఏదైనా ఉందంటే ఎంఎంటీఎస్ రైలు, కావున వాటిని రెండోదశ కూడా పూర్తి చేయాల్సిన అవసరం ఉంది,ఉన్నటువంటి రైళ్లను వెంటనే నడపాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేస్తూ ఈ సమస్యలపై సిపిఎం పార్టీ కరపత్రాలు పంచుతూ సంతకాల సేకరణ చేస్తూ ప్రజలను అవేర్నెస్ చేస్తూ ఉన్నాం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిటీ బస్సుల సంఖ్యను పెరిగిన జనాభా కనుగుణంగా పెంచకపోతే ప్రజలు మరింత ఇక్కట్లు పడే ప్రమాదం ఉంది కావున వెంటనే సిటీ బస్సుల సంఖ్య పెంచాలని ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేసి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అంబర్పేట జోన్ కమిటీ సభ్యులు జి.రాములు,బి. సుబ్బారావు,షబానా, వరలక్ష్మి,జనార్ధన్,రవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం...

కాంగ్రెస్ నేత దరువు అంజన్న..

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు అంజన్న ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.30 ఏళ్ల నుండి మందకృష్ణ నాయకత్వంలో జరిగిన నిరంతర పోరాటానికి న్యాయం లభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే మంత్రి మండలి శాసనసభలో ప్రకటన చేయడం అభినందనీయం అని కొనియాడారు.ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఉద్యోగ నియామకాల్లో కూడా మాదిగ,మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు అమలు చేయడానికి అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా మాదిగ దండోరా ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు జోహార్లు అర్పించారు.

ఆర్టీసీ బస్సు సర్వీసులు పెంచాలని డిపో మేనేజర్ ఆంజనేయులు కి వినతిపత్రం

: అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల బస్సు డిపో వద్ద సికింద్రాబాద్ మరియు మరికొన్ని రూట్లలో బస్సులు నడపాలని డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఏరియా కమిటీ సభ్యుడు గుబ్బల లక్ష్మీనారాయణ మరియు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు హరిబాబు యాదవ్ మరియు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పూర్ణచంద్రగుప్త మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పి.భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని బస్సులు పెంచాలని డిపో మేనేజర్ తో మాట్లాడటం జరిగింది. గతం కంటే బస్సులు ఇప్పుడు పెరుగుతున్న జనాల దృష్ట్యా బస్సులు తగ్గించడం ప్రజలు కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన డిపో మేనేజర్ వెంటనే పర్యటించి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.బస్సు రూట్లు వివరాలు 29ఆర్, 32ఎ,9ఎక్స్,9కె బస్సులో నడపాలని కోరడం జరిగింది.

సురభి నిలయంలో పశుగ్రాస వితరణ..

సురభి నిలయం
సురభి నిలయం
LIONS CLUB

ప్రజావినికిడి,(షాద్ నగర్): లైన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ స్టార్స్ ఆధ్వర్యంలో లయన్ జి గండు నారాయణ అధ్యక్షతన లైన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ స్టార్స్ జైంట్ సెక్రెటరీ మురళీ మల్చలంకుమారుడు మాస్టర్ మణిదీప్ పుట్టినరోజు సందర్భంగా చటాన్ పల్లి రైల్వే గేట్ దగ్గరరెడ్డి భవన్ పక్కన సురభి నిలయంలో గోమాతలకు నెలకు సరిపడా పశుగ్రాస ని అందించడం జరిగింది. అలాగే ఆ యొక్క సురభిమాతలకు నైవేద్యంగా ఆకుకూరలను పళ్ళను పెట్టడం జరిగింది సుమారుగా 6000 రూపాయలను వేచించి పశుగ్రాసానికి సంబంధించిన పశువుల దానాలు (మురుకుల దాన అలాగే గోధుమ పొట్టు పత్తి కళ్లి)ఇప్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జోన్ చైర్పర్సన్ గాదం రమేష్ అలాగే లైన్స్ సభ్యులు మాజీ అధ్యక్షులు శ్రీ లయన్ డాక్టర్ నాగవర్ధన్ రెడ్డి అలాగే మేడిగా పెంటయ్య అలాగే లయన్ రఘునాథ్ యాదవ్ సెక్రటరీ రామచంద్రయ్య లయన్ నరసింహారావు అలాగే లయన్ ప్రశాంత్ కుమార్ అలాగే అయ్యప్ప గజ్జల ప్రవీణ్ మొదలగున వారు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

గంజాయి సేవించారా.. ఇక తప్పించుకోలేరు...

తెలంగాణ పోలీసు స్టేషన్ లలో లో కొత్త గంజాయి టెస్ట్ మిషన్లు

ప్రజావినికిడి,(హైదరాబాద్):
తెలంగాణా లోగంజాయి,డ్రగ్స్ను సమూలంగా అరికట్టేలా తెలంగాణ పోలీసులు దూకుడు పెంచారు.డ్రంక్ అండ్ డ్రైవ్ బ్రీత్ అనలైజర్ టెస్ట్ మాదిరిగాగంజాయి టెస్టింగ్ కిట్లను అన్ని పోలీస్ స్టేషన్లకు పంపిణీ చేశారు.గంజాయి తాగిన వ్యక్తి యూరిన్ పరీక్ష చేస్తే గంజాయి, డ్రగ్స్ నమూనాలు బయటపడతాయి.12 రకాల మత్తు పదార్థాలను ఈ కిట్టు ద్వారా గుర్తించవచ్చు. నెల నుంచి 6 నెలల లోపు గంజాయి సేవించిన ఈ కిట్ పరీక్షల్లో తెలిసిపోతుంది.ఇలాంటి కిట్లు ఏపీ లో కూడా ప్రవేశ పెడితే గంజాయి సేవించే వారిని అరికట్ట వచ్చు అని.. షోషల్ మీడియా లో నెటిజన్లు కోరుతున్నారు.

వినాయక ప్రతిమ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

SRI GANESH YUVA BAKTHA MANDAL
37 th Year 37 ft Eco Friendly Ganapati

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
రాబోయే వినాయక చవితి సంధర్భంగా పీఅండ్ టీ కాలనీ నందు గణేష్ యువభక్త మండలి ఆధ్వర్యంలో దాదాపు 39 ఫీట్ల మట్టి గణపతి నిర్మాణ కార్యక్రమంలో శనివారం రోజు ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు నిర్మించే వినాయక ప్రతిమ పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం సుదీర్ రెడ్డి మాట్లాడుతూ,ప్లాస్టర్ అఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి హాని జరుగుతుంది అని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని 934 కాలనీల నందు సుమారు 90,000 ఇండ్లలో గణపతిని పూజించేవారంతా మన పురాతన,శాస్త్రోతమైన సంప్రదాయ మట్టి వినాయకులను పూజించాలని,రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ అఫ్ పారిస్ తో తయారు.చేసిన విగ్రహాలు నీటిలో కరగవు.అదే మట్టితో చేసిన విగ్రహాలు అయితే వెంటనే రెండు లేదా మూడు గంటలలో కరగడం జరుగుతుంది.పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు.ప్రతి ఒక్కరు ఈ పండుగ రోజు మట్టి వినాయక విగ్రహాలు ఇంట్లో ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కొంత మేర కాపాడాలని కోరారు.మన పూర్వీకులు చెరువు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారని,మన పండుగల్లోని పరమార్థం.మన ఆరోగ్యం,ప్రకృతిని కాపాడుకోవడమేనని తెలిపారు.కావున రాబోయే వినాయక చవితి సందర్భంగా మేము చేసే సూచన ఏమిటంటే కాలనీ సంక్షేమ సంఘాలు,అపార్టుమెంట్లు,యువజన సంఘాల వారు మీరు ప్రతిష్ఠించే విగ్రహాలు మట్టి విగ్రహాలుగా ఎంచుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.కావున ప్రతి ఒక్కరు రాబోయే రోజుల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తాము చేపడుతున్న కార్యక్రమాలు సహృదయంతో స్వీకరించి ఆచరించినప్పుడే అన్నివిధాలా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.రాబోయే రోజుల్లో వీరిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్,రమేష్ ముదిరాజ్,శ్రీశైలం యాదవ్,రవీందర్ రెడ్డి,యాద శంకర్,సభ్యులు నారాయణ రావు,నాగేష్ యాదవ్,రాంకుమార్ రాజు,కర్ణ శ్రీనివాస్,శేఖర్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,స్వామి యాదవ్,జ్ఞానేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట భాజపా నూతన కార్యవర్గ విస్తరణ

అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించిన నాయకులు

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా విచ్చేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరిరావు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ అనేది కుల,మతా, ప్రాంతాలకు అతీతంగా దేశ భవిష్యత్తు కోసం నిరంతరం పాటుపడుతూ సామాజిక సంక్షేమానికి మొదటి ప్రాధాన్యమిచ్చే పార్టీ అని,నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా అందరూ కలసి పనిచేయాలని,కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు నియామక పత్రాలు అందుకున్న వారిలో అల్వాల్ దేవేందర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా,అప్పారావు ఇంటలెక్చువల్ కన్వీనర్,బిల్డర్ సెల్ కన్వీనర్ గా శ్రీమన్నారాయణ,వెంకటేష్ ముదిరాజ్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, సురేష్ ఓ సి సెల్ కన్వీనర్,ఎల్ల సుబ్బారెడ్డి బిజినెస్ సెల్ కన్వీనర్, యాదయ్య ఎస్సీ మోర్చా అధ్యక్షులు, అధికార ప్రతినిధిగా సంతోష్, సోషల్ మీడియా కన్వీనర్ గా కూన ప్రసాద్, సోషల్ మీడియా కోకన్వీనర్ గా నరేంద్ర, ట్రేడ్ సెల్ కన్వీనర్ నరేష్ గుప్తా, ట్రేడ్ సెల్ కో కన్వీనర్ గా స్టాలిన్ రావు,యూత్ అధ్యక్షుడిగా అవినాష్, సీనియర్ సిటిజన్ సెల్ కన్వీనర్ వెంకట రామకృష్ణ జోయాసులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పాండు,సందీప్ ఓబీసీ సెక్రెటరీ,మల్లేష్ గౌడ్ ఓబీసీ ఎగ్జిక్యూటివ్,మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా అర్చన మొదలగువారు నియామక పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసి నాగరాజ్ ,జిల్లా నాయకులు చక్రధర్ ,ప్రొఫెసర్ చంద్రమౌళి,శేషారావు, పద్మ ప్రసాద్,రవి, మురళీకృష్ణ,ప్రధాన కార్యదర్శి సచిన్, శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి కౌశిక్,సతీష్ కృష్ణ,ఉపాధ్యక్షులు బాబు చౌదరి,బీజేవైఎం అధ్యక్షుడు నరసింహారెడ్డి,ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

బాచుపల్లి లో తగ్గించిన ఆస్తి పన్నును అమలు చేయాలని బిజెపి నాయకుల డిమాండ్..

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తేది. 21.08.2023 న ఎన్ఎంసి కమీషనర్ మూడు ప్రాంతాలకు (బాచుపల్లి, ప్రగతి నగర్, నిజాంపేట్) వేరువేరుగా వున్న ఆస్థి పన్నును అందరికీ ఒకే విదంగా అమలు అయ్యేలా కౌన్సిల్ లో ఆమోదించబడి 01.04.2024 నుండి మున్సిపాలిటీలోని మూడు ప్రాంతాలకు మూలధనం మీద రూ. 0.12 పైసా వసూలు చేస్తామని పత్రికా ప్రకటన ఇవ్వటం జరిగింది. నాలుగు నెలలు గడిచిన ఇప్పటికీ ఈ విధానం అమలు చేయకుండా పాత పద్ధతిలోనే బాచుపల్లి ప్రాంతం వారికి 0.25 పైసా ఆస్థి పన్నును వసూలు చేస్తున్నారు. ఒకే మున్సిపాలిటీ లో వున్న వారు వేరు వేరు గా ఆస్థి పన్నులు విధించటం వల్ల బాచుపల్లి ప్రాంతం వారు రూ. 0.25 పైసలు చెల్లించాలిసి వుంది... ఇది నిజాంపేట్ తో పోల్చితే %తీం%. 0.10 పైసలు, ప్రగతినగర్ తో పోల్చితే %తీం%. 0.13 పైసలు ఎక్కువగా ఉన్నది. గతంలో కూడా బీజేపీ ఈ అస్తవ్యస్తమైన ఆస్థి పన్ను విధానం మార్చాలని కార్పొరేషన్ పరిధి లో అన్ని ప్రాంతాలకు ఒకేలాగా ఆస్థి పన్ను వుండాలని కమీషనర్ కి రిప్రెసెంటేషన్ తో పాటు ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించటం జరిగింది.

కావున ఎన్ఎంసి వారు పత్రికా ప్రకటన ఇచ్చి తగ్గించిన ఆస్తి పన్నును వెంటనే అమలులోకి తీసుకురావాలని, ప్రజలపై పడిన ఆస్తి పన్ను భారాన్ని తగ్గించాలని భారతీయ జనతా పార్టీ (బాచుపల్లి) అధ్యక్షులు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, ఉపాధ్యక్షులు రెపన్ కాశి, బాచుపల్లి ప్రధాన కార్యదర్శులు శివప్రసాద్, అశోక్ నాయక్, రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు, జిల్లా నాయకులు పద్మ ప్రసాద్, సైదులు ఓబిసి మోర్చా అధ్యక్షులు ఉదయ్ కిరణ్, ఎస్సి మోర్చా అధ్యక్షుడు దినేష్ , సెక్రటరీ కుమార్ గోదాసి, ఎగ్జిక్యూటివ్ మెంబర్నారాయణ మూర్తి, సీనియర్ నాయకులు సాయి కృష్ణారెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్లకు ఫేక్ మెసేజ్..

ఎస్బీఐ ఖాతాదారులకు కేంద్రం హెచ్చరిక!

హైదరాబాద్ ఆగస్టు 3ప్రజావినికిడి:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఖాతాదారులకు అలర్ట్! మీ ఎస్బీఐ ఖాతాకు రివార్డ్స్ పాయింట్స్ ఉన్నాయని, వాటిని క్లెమ్ చేసుకునేందుకు ఎస్బీఐ రివార్డ్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండంటూ ఓ ఫేక్ మెసేజ్ తాజాగా సర్క్యులేట్ అవుతోంది. దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఈ నకిలీ ఎస్ఎంఎస్‌లకు ఎట్టిపరిస్థితుల్లోనూ స్పందించవద్దని ఎస్బీఐ ఖాతాదారులకు సూచించింది. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను పంచుకోవద్దని వెల్లడించింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్ చెక్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) హ్యాండిల్ లో ఈ హెచ్చరికను షేర్ చేసింది. అయితే, ఎస్బీఐ బ్యాంకింగ్‌కు సంబంధించి ఫేక్ మెసేజ్‌లు సర్క్యులేట్ కావడం ఇదే మొదటిసారి కాదు.



BEWARE OF FRAUDSTERS!
SBI never shares links or unsolicited APKs via SMS or WhatsApp.

Dear Value Custom
Your SBI NetBanking Reward Points (Rs 9980.00) w ire today! Now Redeem through REWARD App Install & claim your reward by cash deposit in your account.
Thankyou
Team -SBI
5:44 pm

SBI REWARD27..apk
1.7 MB • APK
5:44 pm

ఫేక్ మెసేజ్‌లో ఏముందంటే..

"ప్రియమైన కస్టమర్, మీ ఎస్బీఐ నెట్‌బ్యాంకింగ్ రివార్డ్ పాయింట్‌ల (రూ. 9980.00) గడువు నేటితో ముగుస్తుంది! ఇప్పుడు ఎస్బీఐ రివార్డ్ యాప్ ఇన్‌స్టాల్ ద్వారా రీడీమ్ చేసుకోండి. నేరుగా మీ ఖాతాలో నగదు డిపాజిట్ అవుతుంది" అనేది ఫేక్ మెసేజ్ సారాంశం. ఇలాంటి సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది.

శ్రీశైలంలో పర్యాటకుల సందడి

కృష్ణమ్మ అందాలు వీక్షించేందుకు భారీగా రాక

వాహనాలతో పదికిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

శ్రీశైలం,ఆగస్టు 3ప్రజావినికిడి:
శ్రీశైలం జలాశయం పదిగేట్లను ఎత్తడంతో ఆనకట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. వారంతం కావడంతో శనివారం తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. ఆనకట్ట వద్దకు చేరుకుని శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్‌గేట్ల నుంచి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ పరవళ్లను చూస్తూ ఉత్సాహంగా గడిపారు. దీంతో జలాశయం పరిసర మార్గాల్లో వాహనాలు బారులు తీరాయి. తొలుత శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు, సందర్శకులు ఆ తర్వాత జలాశయం వద్దకు చేరుకుని కృష్ణమ్మ అందాలను వీక్షించారు. దీంతో ఆనకట్టకు ఇరువైపులా వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. లింగాల గట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు చేస్తుండటంతో ట్రాఫిక్ మరింతగా పెరిగింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేపలు పట్టడంపై నిషేధం ఉన్నా.. లింగాల గట్టు ప్రాంతంలో అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపల విక్రయాలు నిషేధిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 క్రస్ట్ గేట్ల ద్వారా 4,64,740 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 62,668 క్యూసెక్కుల నీటిని అదనంగా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 4,81,246 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం శనివారం మధ్యాహ్నం సమయానికి 882.80 అడుగులు, నీటి నిల్వ 203.490 టీఎంసీలుగా నమోదైంది. సహజంగానే వీకెండ్ రోజుల్లో శ్రీశైలం మహా పుణ్య క్షేత్రానికి వచ్చే భక్తులు.. ఇలా రద్దీ విపరీతంగా పెరిగింది. డ్యాం దగ్గర గేట్లు ఎత్తటంతో.. నీటి ప్రవాహాన్ని చూసేందుకు జనం ఎక్కడపడితే అక్కడ తమ వాహనాలు ఆపేస్తుండటంతో.. శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ జాం అయ్యింది. 10 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు క్లియర్ చేస్తున్నా.. ఎప్పటికప్పుడు భారీగా వస్తున్న వాహనాలతో చాలా నిదానంగా ముందుకు కదిలాయి వాహనాలు. వ్యూ పాయింట్ నుంచి దోమల పెంట వరకు ఫుల్ ట్రాఫిక్ నెలకొంది. శ్రీశైలం ప్రాజెక్ట్ 10 గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు పర్యటకుల తాగిడి పెరిగింది. రెయినీ సీజన్ లో నల్లమల్ల అందాలను వీక్షించడానికి టూరిస్టులు క్యూ కడుతున్నారు. మెయిన్ రోడ్డు పక్కనే వాహనాలు నిలిపడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు శ్రీశైలం పోలీసులు అవస్థలు పడ్డారు.

లెఫ్టినెంట్ హోదాలో 'వాయనాడ్' సహాయక చర్యల్లో పాల్గొన్న మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్

ఆగస్టు 3ప్రజావినికిడి:
కేరళలోని వాయనాడ్ లో సంభవించిన ప్రకృతి విపత్తు అన్ని వర్గాల వారిని కదిలించింది. వాయనాడ్ లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 300 మందికి పైగా మృత్యువాతపడ్డారు. ఇప్పటికీ అక్కడ సహాయకచర్యలు కొనసాగుతున్నాయి.

కాగా, ప్రాదేశిక సైన్యం (టెరిటోరియల్ ఆర్మీ)లో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో ఉన్న మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు.

వాయనాడ్ లోని టెరిటోరియల్ ఆర్మీ క్యాంపును సందర్శించిన మోహన్ లాల్... సహాయకచర్యలు చేపడుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సైనిక దుస్తుల్లో ఉన్న ఆయన తనవంతుగా సేవలు అందించారు. మోహన్ లాల్ ఇప్పటికే వాయనాడ్ బాధితుల పునరావాసం కోసం విశ్వశాంతి ఫౌండేషన్ కు రూ. 3 కోట్ల భారీ విరాళం అందించారు.

త్రుటిలో మూడో పతకం చేజార్చుకున్న మనుభాకర్

63
10.5
IND G M. BHAKER 40.8

హైదరాబాద్ ఆగస్టు 3ప్రజావినికిడి:
ప్యారిస్ ఒలింపిక్స్‌లో మనుబాకర్ త్రుటిలో మూడో పతకాన్ని చేజార్చుకుంది. 25 మీటర్ల పిస్టోల్ విభాగంలో ఆమె నాలుగో స్థానంలో నిలిచింది. ప్యారిస్ ఒలింపిక్స్‌లో ఆమె మహిళల విభాగంలో ఒక కాంస్యాన్ని, మిక్స్‌డ్ విభాగంలో మరో కాంస్యాన్ని గెలుచుకుంది. రెండు పతకాలతో ఆమె భారత్ తిరిగిరానుంది. ఫైనల్‌లో స్టేజ్ వన్‌ను మనుభాకర్ కాస్త నెమ్మదిగా ప్రారంభించింది. ఇక్కడ సిరీస్ 1లో కేవలం 2 షాట్లను మాత్రమే కొట్టింది. ఆ తర్వాత మాత్రం మెరుగైన ప్రదర్శన చేసింది. సిరీస్ 2లో నాలుగు, సిరీస్ 3లో నాలుగు షాట్లు కొట్టి పైకి ఎగబాకింది. సిరస్ 6 వరకు అత్యుత్తమంగా షూట్ చేసిన మనుభాకర్ ఏకంగా రెండో స్థానానికి చేరుకుంది. ప్రత్యర్థి షూటర్లు కూడా మంచి ప్రదర్శన కనబరచడంతో పోటీని ఎదుర్కొంది. ఎలిమినేషన్ చివరి సిరీస్ 8లో కేవలం రెండు షాట్లను మాత్రమే కొట్టడంతో మనుభాకర్ రేసులో వెనుకబడిపోయింది. హంగేరీ అథ్లెట్ కామెలీ 3 షాట్లతో మూడో స్థానానికి చేరుకుంది. దీంతో మనుభాకర్ నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. ఫైనల్‌లో తాను భయాందోళనలకు గురయ్యానని మనుభాకర్ వెల్లడించింది. పతకం కోసం తన వంతు ప్రయత్నం చేశానని పేర్కొంది. అయితే పరిస్థితులు తనకు అనుకూలంగా కనిపించలేదన్నారు. ఒలింపిక్స్ నేపథ్యంలో సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నట్లు పేర్కొంది. తాను రెండు పతకాలు గెలవడానికి ఇది దోహదపడిందని పేర్కొంది. అయితే ఈ రోజు తనకు దురదృష్టకరమైన రోజు అని వాపోయింది.

అమెరికా వెళ్లొచ్చేలోగా బీఆర్ఎస్ ఆఫీసు కూల్చేయండి

నల్లగొండ మునిసిపల్ అధికారులకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశం

నల్లగొండ, ఆగస్టు 3ప్రజావినికిడి:

'నేను అమెరికా వెళ్లి ఈనెల 11న తిరిగొస్తా.. ఈలోగా అనుమతులు లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయండి' అని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ మునిసిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. శనివారం నల్లగొండ మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా కేంద్రంలో అనుమతులు లేకున్నా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తుంటే మునిసిపల్ అధికారులు ఎందుకు అడ్డుకోలేదని నిలదీశారు. ఆ భవనాన్ని కూల్చేయాలని గతంలోనే ఆదేశించానని, అయినా ఎందుకు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా వెళ్లి ఈ నెల 11న తిరిగి వస్తానని, అప్పటిలోగా కూల్చకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2019లో అత్యంత విలువైన స్థలాన్ని చదరపు గజం రూ. 100 చొప్పున నామమాత్రపు ధరకు ఎకరా భూమిని ఆ పార్టీ కార్యాలయానికి కేటాయించారు. అయితే ఈ స్థలం విలువ రూ. 50 కోట్ల పైనే ఉంటుందని, ఇంత విలువైన సర్కారు భూములు పార్టీ కార్యాలయానికి ఎలా కేటాయిస్తారని మంత్రి గతంలోనే ప్రశ్నించారు

ఎన్టీఆర్ సినిమాలో భాగమవుతున్న రాజమౌళి కొడుకు!



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ "దేవర". కొరటాల శివ దర్శకత్వంలో రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ మెటీరియల్ అంచనాలను రెట్టింపు చేసింది. ఈ నేపథ్యంలోనే దేవర పార్ట్-1 కు మంచి ప్రీ-రిలీజ్ బిజినెస్ జరిగింది. సెప్టెంబర్ నెలాఖరున రాబోతున్న ఈ మూవీ థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ కు సంబంధించిన వివరాలు ఒక్కటొక్కటిగా బయటకి వస్తున్నాయి.

'దేవర 1' సినిమా డిస్ట్రిబ్యూషన్ లో స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి తనయుడు కార్తికేయ భాగం అవుతున్నారు. ఈ మూవీ కర్ణాటక థియేట్రికల్ పంపిణీ హక్కులను సొంతం చేసుకున్నట్లు సోషల్ మీడియాలో తాజాగా ప్రకటించారు. "అతని ఫోర్ట్. అతని ఎదుగుదల. అతని విజయం... అంతా నా తారక్ అన్న ప్రేమ కోసం. దేవర కెవిఎన్ ప్రొడక్షన్స్ తో కలిసి దేవర చిత్రాన్ని కర్ణాటకలో డిస్ట్రిబ్యూట్ చేస్తున్నందుకు సంతోషంగా ఉంది." అని కార్తికేయ పోస్ట్ చేశారు.రాజమౌళి దర్శకత్వం వహించే సినిమాలకు ఎస్ఎస్ కార్తికేయ లైన్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తూ ఉంటారనే సంగతి తెలిసిందే. సమ్మర్ లో 'ప్రేమలు' సినిమాని తెలుగులో డబ్బింగ్ చేసి రిలీజ్ చెయ్యడం ద్వారా డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి అడుగుపెట్టాడు. అలానే రాజమౌళి సమర్పణలో షోయింగ్ బిజినెస్ అనే బ్యానర్ మీద 'ఆక్సిజన్' 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' చిత్రాలను నిర్మిస్తున్నట్లు ఇటీవలే ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు 'దేవర-1' మూవీ డిస్ట్రిబ్యూషన్ లో భాగం అవుతుండటం విశేషం.ఇకపోతే 'దేవర' సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ హక్కులను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగ వంశీ దక్కించుకున్నారు. తారక్ అన్న నటిస్తున్న ఎపిక్ యాక్షన్ మూవీ పంపిణీలో భాగం అయినందుకు గర్వంగా ఉందని, ప్రపంచమంతటా దేవర పాలన కోసం సిద్ధంగా ఉండమని, ఈ సెప్టెంబర్ 27 నుండి భయానికి కొత్త ముఖం కనిపిస్తుందని నాగవంశీ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఎన్టీఆర్ కు అభిమాని అయిన నిర్మాత.. గతంలో ఆయనతో 'అరవింద సమేత వీర రాఘవ' సినిమాని నిర్మించారు.'దేవర' చిత్రంలో ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. జాన్వీ కపూర్, శృతి మరాఠే హీరోయిన్లుగా నటిస్తున్నారు. సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తుండగా.. రమ్యకృష్ణ, చైత్ర రాయ్, షైన్ టామ్ చాకో, శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, కలైయరసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో యువసుధ ఆర్ట్స్ బ్యానర్స్ పై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది సెప్టెంబర్ 27న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

కష్టాలను నవ్వుతూ ఎదుర్కోవాలి

నవీన్ పోలిశెట్టి తాజా వీడియో విడుదల

జాతిరత్నాలు ఫేమ్ హీరో నవీన్ పొలిశెట్టికి ఇటీవలే అమెరికాలో యాక్సిడెంట్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఆయన చేతికి,కాలికి ఫ్రాక్చర్ అయింది. తనకు జరిగిన ప్రమాదంపై, తాను ఉన్న పరిస్థితిపై తన ఫ్యాన్స్ కోసం ఇటీవలే సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టాడు. ఈ నేపథ్యంలో జరిగిన ప్రమాదం నుంచి..కోలుకునే పక్రియ కాస్త నెమ్మదిగా సాగుతోందని నవీన్ పోలిశెట్టి వెల్లడించారు. తాజాగా నవీన్ పొలిశెట్టి అభిమానుల కోసం చేతికి కట్టుతో ఉన్న కొత్త వీడియోను షేర్ చేశాడు. 'లైఫ్ ఒక జిందగీ అయిపోయింది..త్వరలో కలుద్దాం జానే జిగర్స్' అంటూ క్యాప్షన్ తో ప్రస్తుత హెల్త్ అప్‌డేట్ ఇచ్చారు. 'సింగిల్ హ్యాండ్ గణెశిశ్' అంటూ వెంకటేశ్ చెప్పిన డైలాగు..'చెయ్యి చూశావా ఎంత రఫ్‌గా ఉందో' అని చిరంజీవి చెప్పిన డైలాగులను టీవీలో పెట్టుకొని తనను తానే ట్రోల్ చేసుకుంటూ నవ్వులు పూయించారు. అలాగే మరికొన్ని మీమ్స్ తో ఫ్యాన్స్ ను నవ్వించే ప్రయత్నం చేస్తూనే ప్రస్తుతం తాను పడే కష్టాన్ని చూపెట్టాడు. ఇక చివర్లో 'జీవితంలో వచ్చిన కష్టాలను నవ్వుతూ ఎదుర్కోవాలి. 'హాస్యమే మనకు ధైర్యాన్నిస్తుంది. మీ అందరినీ నవ్వించడం నాకెంతో ఇష్టం. పూర్తిగా కోలుకున్న తర్వాత బిగ్ స్క్రీన్‌పై మీ అందరినీ కలుస్తాను' అని వీడియోలో రాసుకొచ్చారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇటీవలే మిస్ శెట్టి మిస్టర్ పిలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నవీన్ డీసెంట్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమా తరువాత అనగనగా ఒకరాజు అనే సినిమా చేస్తున్నారు నవీన్. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాలో లేటెస్ట్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా కాకుండా మరో రెండు క్రేజీ సినిమాలను కూడా లైన్లో పెట్టాడు నవీన్ పోలిశెట్టి.

కాందహాక్ విమాన హైజాక్.. నెట్‌ఫ్లిక్స్ వవెబ్ సీరిస్

GERARD BUTLER
OPERACIÓN KANDAHAR

1999లో జరిగిన కాందహార్ విమానం హైజాక్ ఘటన గుర్తుందా.. ఈ ఘటనపై తాజాగా నెట్‌ఫ్లిక్స్ వెబ్ సిరీస్ తెరకెక్కిస్తుంది. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ హైజాక్ అయిన విషయం తెలిసిందే. 1999 డిసెంబర్ 24న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ814 నేపాల్ రాజధాని కాఠ్‌మాండూ నుంచి లఖ్‌నవూకు వస్తుండగా సాయంత్రం 5 గంటలకు భారత గగనతలంలోకి ప్రవేశించగానే అందులోని హైజాకర్లు విమానాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ విమానాన్ని హైజాక్ చేస్తున్నామని చెప్పి అమృత్ సర్, లాహోర్, దుబాయిల మీదుగా అఎ÷–గానిస్థాన్‌లోని కాందహార్‌కు తరలించారు. ఇక ఈ విమానంలో 176 మంది ప్రయాణికులు, మరో 15 మంది సిబ్బంది ఉన్నారు.అయితే కాందహార్ ఘటన జరిగి 25 ఏండ్లు అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ ఘటనపై వెబ్ సిరీస్ తెరకెక్కిస్తుంది నెట్‌ఫ్లిక్స్. దీనికి సంబంధించిన టీజర్‌ను తాజాగా విడుదల చేసింది. ఇక ఈ వెబ్ సిరీస్‌లో బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో పాటు తమిళ నటుడు అరవింద్ స్వామి, పంకజ్ కపూర్, నసీరుద్దీన్ షా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఉత్కంఠగా సాగిన ఈ టీజర్‌ను మీరు చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌ను ఆగష్టు 29న స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించింది.

సూర్య కంగువతో పోటీపడలేరు : నిర్మాత

studio green
SIVA
SURIYA
KANGUVA
SIVA
A MIGHTY VALIANT SAGA
TAMIL • TELUGU • HINDI • KANNADA • MALYALAM
IN CINEMAS
2024
TRAILER
creations

శివ దర్శకత్వంలో సూర్య ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'కంగువా' రెండు భాగాలుగా ఇది రానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్ర నిర్మాత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సినిమాపై అంచనాలను పెంచారు.అక్టోబర్ 10న ఈ చిత్రం విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇదే తేదీన మరికొన్ని చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఈ పోటీపై నిర్మాత కేఈ జ్ఞానవేల్ మాట్లాడుతూ.. 'కంగువ' కంటెంట్ గురించి తెలియదు కాబట్టి.. దీని మొదటి భాగం వచ్చే తేదీకి మరికొన్ని సినిమాలు విడుదలయ్యే అవకాశం ఉంది. కానీ, 'కంగువ2'తో మాత్రం ఎవ్వరూ పోటీకి రాలేరు. ఈ విషయాన్ని నమ్మకంతో చెబుతున్నాను. సినిమా కంటెంట్ అంత బలమైనది' అని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. గతంలోనూ నిర్మాత సినిమా ఫలితంపై ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. రూ.1000 కోట్లు సాధించడమే లక్ష్యమన్నారు. సీక్వెల్‌కు కథ సిద్ధంగా ఉందన్నారు. పార్ట్ 1 విజయం ఆధారంగా సీక్వెల్ ఎ÷–లాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళ్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. యాక్షన్‌తోపాటు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు.

కేరళ కోసం రష్మిక చాల పెద్ద విరాళం..

Irreplaceable

సినీ ప్రపంచంలో సూపర్ హిట్ కథానాయికగా పేరు పొందిన రష్మిక మందన్న ఇప్పుడు సామాజిక సేవలో కూడా తన ముద్ర వేసింది. వయనాడ్ ప్రాంతంలో ఇటీవల చోటుచేసుకున్న విపత్తు అందరినీ కలచివేసింది. ప్రాణాలు కోల్పోయిన ప్రజలు, భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్న వారి కుటుంబాలకు సహాయం చేయడానికి రష్మిక ముందుకొచ్చింది. కేరళలోని వయనాడ్ ప్రాంతంలో జరిగిన భూస్థలనం పీడితుల సహాయార్థం రష్మిక మందన్న రూ. 10 లక్షలు దానం చేసింది. తన దాతృత్వంతో మళ్లీ ఒకసారి అందరి మనసులను గెలుచుకుంది. కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి ఆమె ఈ సాయం అందజేసింది. ఈ విపత్కర పరిస్థితుల్లో కేరళ ప్రజలతో నిలబడాలని, వారి కోసం తనవంతు కృషి చేయాలని తాను భావిస్తోందని రష్మిక తెలిపారు.ఇప్పటికే పలు దక్షిణాది చిత్రసీమ నటీనటులు వయనాడ్ బాధితులకు సాయం చేయగా, ఇప్పుడు రష్మిక కూడా తనవంతు సాయాన్ని అందించడం ఎంతో ప్రశంసనీయమైనది. రష్మిక మందన్న మంచి మనిషిగా, నటిగా, సామాజిక కార్యకర్తగా కూడా నిలదొక్కుకుంటోంది. ఇకపోతే, తన కెరీర్‌లో ముందుకు సాగుతూ రష్మిక వరుసగా పలు ప్రాజెక్టులు పూర్తి చేస్తోంది. 'పుష్ప 2: ది రూల్', 'సికందర్', 'ది గర్ల్‌ఫ్రెండ్' వంటి పాన్-ఇండియన్ సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి. ఇప్పుడు సౌత్ సెంటిమెంట్‌ను దాటుకుంటూ పాన్-ఇండియన్ స్టార్‌గా రష్మిక ఎదుగుతోంది. ఆమె ప్రతిసారీ ప్రేక్షకులను తన అద్భుతమైన నటనతో అలరించడమే కాకుండా, తన సున్నిత మనసుతో అందరి గుండెల్లో చోటు సంపాదించుకుంటోంది. క్రమంలో, ఆమె చేసిన ఈ సాయం ప్రజలకు ఒక ఉత్తేజాన్నిచ్చింది. రష్మిక మందన్న సినిమాల్లోనే కాకుండా, సామాజిక బాధ్యతలో కూడా ముందున్నారని ఈ సంఘటన మరోసారి రుజువుచేసింది. ఈ సందర్భంగా, రష్మిక మందన్నను ఆదర్శంగా తీసుకుని మరిన్ని సినీ ప్రముఖులు, సెలబ్రిటీలు కూడా విపత్తు సమయంలో ప్రజలకు సహాయంగా నిలబడాలని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక 'పుష్ప 2: ది రూల్'తో మరోసారి ప్రేక్షకులను మెప్పించేందుకు సిద్ధమవుతున్న రష్మిక శ్రీవల్లి గా మరో బిగ్ హిట్ అందుకోవాలని అనుకుంటోంది. మొదటి పార్ట్ లో కంటే సెకండ్ పార్ట్ లో ఆమె క్యారెక్టర్ మరింత బలంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613